
# తస్మాత్ జాగ్రత్త

అమ్మాజీ

'మన కథలకి ఎంచుకునే ఇతివృత్తాలన్నీ మన జీవితాన్నించి గోక్కున్నవే' అని ఒక గొప్ప రచయిత అన్నమాటలు నాకెప్పుడూ గుర్తుకొస్తునే వుంటాయి. గమ్మత్తుగా ఈ మధ్య నా రైలు ప్రయాణంలో ఎదురైన ఒక తమాషా సంఘటన ఈ మాటల్ని మరింత నిజం చేసినట్టనిపించింది.

నాకు విజయవాడ-హైదరాబాద్ ప్రయాణం జీవితంలో ఒక భాగంలా అయిపోయింది. ఇటు మా వైపు వాళ్లు, అటు మా వారి వైపు వాళ్లు అంతా హైదరాబాద్‌లోనే సెటిలయిపోవడం వల్ల చిన్న ఫంక్షన్‌కైనా హైదరాబాద్ వెళ్లాల్సి వస్తుంది నాకు. అందుకే రైలు ప్రయాణం అనగానే ఎక్కడలేని నీరసం వచ్చేస్తుంది. ఆ ఫీలింగ్ వల్ల కూడా ప్రయాణం ఇంకా బోర్‌గా అనిపిస్తుంది.



నేను చెప్పబోయే ఈ సంఘటన నిజంగానే నా బోర్ ప్రయాణ జీవితంలో ఒక గొప్ప రిలీఫ్‌గా మిగిలిపోయింది.

ఆ రోజు కూడా నేను హైదరాబాద్ వెళ్లడానికి యథాప్రకారం నర్సాపురం ఎక్స్‌ప్రెస్ ఎక్కాను. పెళ్లిళ్ల సీజన్ కావడంతో రైలే కాదు, రైల్వే స్టేషన్ కూడా జనంతో కిటకిటలాడుతోంది. పదిరోజుల ముందుగానే రిజర్వేషన్ చేయించడం వల్ల నాకు రెండో నెంబరు బర్త్ వచ్చింది. నేను లగేజీ సర్దుకొని కొంచెం రిలాక్స్ అవగానే రైలు కూడా కదిలింది. అప్పుడే నాకు నా సహ ప్రయాణీకుల్ని గమనించే అవకాశం దొరికింది.

నా ప్రక్కనే ఒక అరవయేళ్ల పెద్దావిడ కూర్చుని వుంది. నేను ఆవిడ వంక చూడగానే ఆమె పలకరింపుగా నవ్వింది. అది నాకెంతగానో నచ్చింది.

'మీరెక్కడ నుంచి వస్తున్నారు?' అనడిగాను మాట కలుపుతూ...

''భీమవరం నుంచి రేపు హైదరాబాద్‌లో మా మరిది కొడుక్కి పంచలిస్తున్నారు: అందుకని వెళుతున్నాను.'' అని చెప్పింది.

''అలాగా''అన్నాను.

ఇంతలో ఎదురు బెర్త్ మీద కూర్చున్న మధ్య వయస్సు ఆవిడ పెద్దావిడను అడిగింది. ''మీ రొక్కరే వెళుతున్నారా? తోడుగా ఎవరికైనా వస్తున్నారా?''అని

''ఒక్కదాన్నే వెళుతున్నాను. మావారు రిటైరై ఆరేళ్లయింది. రిటైరయిన కొత్తల్లో అన్ని ఫంక్షన్లకీ అటెండవటమంటే విసుగొచ్చేసింది.కానీ కొన్ని ఫార్మాలిటీస్ తప్పవు కదా! ఆయన నాకు సొంత మరిది. వెళ్లకపోతే బాధపడతారు. అయినా నాకు ఫస్టు నుంచి ప్రయాణం అలవాటే. అందుకని ఒక్కదాన్ని వెళ్తూనే వుంటాను. మాటి మాటికీ తోడు రావాలంటే పిల్లలకి కూడా ఆఫీసులో ఇబ్బందే కదా!'' అంది పెద్దావిడ

ఆవిడ మధ్య మధ్యలో అరకొరా ఇంగ్లీషు పదాలు వుపయోగిస్తూ మాట్లాడడం, ఆ వయసులో కూడా అలా ధైర్యంగా ఒంటరిగా ప్రయాణం చేయడం నాకెంతో నచ్చింది.

ఈలోపు ఏదో స్టేషన్ వచ్చింది. జనం గోలగోలగా ఎక్కుతున్నారు. మా బెర్త్‌లు డోర్‌కి పక్కనే వుండడంతో మాకు మరీ ఊపిరి ఆడనట్టు వుంది. ఈ గోలంతా చూసి ఎదురుగా కూర్చున్నామె 'ముందుగా రిజర్వ్ చేయించుకుంటే ఇదొక గోల. డోర్‌కి పక్కనే ఇస్తారు. ఎక్కేవాళ్లు, దిగేవాళ్లు, బాత్రూంకి తిరిగే వాళ్లతో తెల్లవార్లు ఇదే జాతర. ఇంక మనకి నిద్రపోవడానికే వుండదు' అంది అసహనంగా.

ముందుగా రిజర్వ్ చేయించుకోవడం ఏముంది లెండి. ఈ ఆరు బెర్త్‌లు లేడీస్ కోటా కదా! అందుకని మనకి తప్పదు. క్రితం సారి నేను వైజాగ్ వెళ్లేటప్పుడు టిటిఇతో అదే పోట్లాడాను. లేడీస్‌కి ఇచ్చేటప్పుడు కొంచెం ప్రొటెక్షన్ వుండేట్టు ఇవ్వాలి కానీ ఇలా డోర్‌కి ఆనుకుని, బాత్రూం పక్కనే ఇస్తే ఇంక సేఫ్టీ ఏముంటుంది? అని, కానీ పాపం ఆయన మాత్రం ఏం చేస్తాడుచెప్పండి. అతని చేతిలో పని కాదు కదా! వినేసి వూరుకున్నాడు' చెప్పింది పెద్దావిడ.

''నిజమేనండీ. ఒక్క వుదుటుతో మెళ్లోది గుంజుకుని దూకి పారిపోవడానికి వీలుగా వుంది. అదేమంటే మిమ్మల్ని ప్రయాణాల్లో నగలెవరేసుకోమన్నారు? అని ఎదురు ప్రశ్నిస్తారు. అన్నీ కాకపోయినా కనీసం సూత్రం తాడు, నల్లపూసలు అయినా వుంటాయి కదా! చూస్తూ చూస్తూ అవి కూడా ఎక్కడ దీస్తాం చెప్పండి'' అంటూ దీర్ఘాలు తీసింది ఎదురు బెర్త్‌లో ఆమె.

''ఆc! ఆరోజులు కూడా వస్తాయి. మెళ్లో పసుపుకొమ్ము కట్టుకుని ప్రయాణం చేయాల్సిన రోజులు. అయినా చెప్పేవాళ్లు చెప్తూనే వున్నా. వంటి నిండా నగలు దిగేసుకొని

## FORM IV

(Rule 8)

**UNDER THE PRESS AND REGISTRATION OF BOOKS ACT, 1867**
**STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS**
**ABOUT WEEKLY - NAVYA**

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | Hyderabad |
| 2. Periodicity of its Publication | : | WEEKLY |
| 3. Printer's name | : | VEMURI RADHA KRISHNA |
| 1(a) Whether a citizen of India | : | YES |
| (b) If a foreigner, the country of origin] | : | - |
| Address | : | Plot No.204, Road No.76, III Phase, Jubilee Hills, Hyderbad - 500 033 AP |
| 4. Publishers Name | : | VEMURI RADHA KRISHNA |
| 1(a) Whether a citizen of India | : | YES |
| (b) If a foreigner, the country of origin] | : | - |
| Address | : | Plot No.204, Road No.76, III Phase, Jubilee Hills, Hyderbad - 500 033 AP |
| 5. Editor's Name | : | SRIRAMANA |
| Nationality | : | INDIAN |
| 1(a) Whether a citizen of India | : | YES |
| (b) If a foreigner, the country of origin] | : | - |
| Address | : | Plot No.27, Omnagar Colony, New M.D.Lines Langar House Hyderabad - 500 008 |
| 6. Names and addresses of individuals who own the newspaper and partners or shareholders holding more than one percent of the total capital | : | (a) Aamoda Publications Pvt.Ltd Plot No.76, Road No.70, Ashwini Enclave, Huda Heights, Jubilee Hills, Hyderabad - 500 033.<br>(b) V.Radha Krishna Plot No.204. Road No.76 III rd Phase, Jubilee Hills Hyderabad - 500 033<br>(c) K.Kanaka Durga Plot No.204. Road No.76 III rd Phase, Jubilee Hills Hyderabad - 500 033<br>(d) M.Prabhakara Rao Flat No.103, Ruby Apartmetns, Lumbini Rock Dale, Somajiguda, Hyderabad - 500 082. |

I. VEMURI RADHAKRISHNA, here by declare that the particulars given above are true
to the best of my knowledge and belief.

Sd/-

**VEMURI RADHAKRISHNA**
Publisher

Date : 28.02.2007




ప్రయాణం చేసే వాళ్లు చేస్తూనే వున్నారు. మనం ఏదీ ఆపలేం కదా!'' అంది పెద్దావిడ.

ఆ మాటలు వినగానే నా ప్రయత్నం లేకుండానే నా కళ్లు వాళ్లిద్దరి మెడల్ని, చేతుల్ని పరికించేశాయి. ఒక్కొక్కళ్ల వంటిమీద సుమారు పదిహేను తులాల దాకా బంగారం వుంది. తర్వాత ఒక పది, పదిహేను నిమిషాలు వాళ్ల మధ్య ఎటువంటి సంభాషణ లేదు.

టైం చూసుకుంటే పదకొండున్నర కావస్తోంది. పడుకుంటే బాగుండనిపించింది నాకు. కానీ నాది మిడిల్ బర్త్ కావడంతో పెద్దావిడని లెమ్మనడానికి కొంచెం మొహమాటం వచ్చింది. ఆమెలేస్తే కానీ నాకు బెర్త్ తీసుకునేందుకు లేదు.

కొద్దిసేపు తటపటాయించి ''మీది కింది బెర్తేనా?'' అనడిగాను పెద్దావిడని.

''కాదమ్మా! నాది బెర్త్ నెంబరు ఫైవ్. ఎదురు మిడిల్'' అంది.

వెంటనే ఎదురుసీట్లో ఆమె ''మీరది ఎక్కలేక పోతే ఇక్కడ పడుకోండి. క్రిందది నాదే. నేను మిడిల్‌లో పడుకుంటాను'' అంది పెద్దావిడతో.

''థ్యాంక్యూ! నేను మిడిల్‌లో పడుకోగలను. అలవాటేలెండి. అయినా ముందు ముందు పడుకోవాల్సింది కింది బెర్త్‌ల మీదేగా. ఓపికున్నంత కాలమన్నా ఇది ఎంజాయ్ చేద్దాం.'' అన్నారు ఆవిడ నవ్వుతూ. ఆ మాటా, అది ఆమె అన్నతీరూ రెండూ మా ఇద్దరికీ నవ్వు తెప్పించి పెద్దగా నవ్వాం. నెక్ట్స్ స్టేషన్‌లో ఫుల్ అవుతాయేమో అనుకున్నాను మనసులో.

అన్నట్టు ఇప్పటిదాకా మన కథలో సైడ్ బెర్త్‌ల ప్రస్తావనే రాలేదు కదా! అసలు ఈ కథకి ప్రాణం పోసిందే సైడ్ బెర్త్. బెర్త్ నెంబర్ సెవన్.

నేను విజయవాడలో రైలు ఎక్కేసరికి ఆ బెర్త్‌లో ఒక ఆడమనిషి పడుకుని వుంది. ఆమె నిద్రపోతోందో, వూరికే కళ్లు మూసుకొని పడుకుందో తెలీదు కానీ, నేను ట్రైన్ ఎక్కినప్పటి నుంచి ఆమె పడుకునే వుంది. ఆమె తల డోర్ వైపు పెట్టి, తల కింద చేయి, పక్కన సంచి పెట్టుకొని పడుకుంది. ఆ భంగిమలో ఆమె తలకింద పెట్టుకున్న చేయి స్ట్రయిట్‌గా వుండడంతో దాదాపు డోర్‌కి దగ్గరగా వుంది.

పడక సిద్ధం చేసుకున్నాక పెద్దావిడ బాత్రూంకి వెళ్లడానికి అనుకుంటా, అటువైపుకి రెండడుగులు వేసింది. కానీ బెర్త్ నెంబర్ సెవన్‌లో పడుకున్న ఆమె చేయి డోర్ దాకా వెళ్లడం చూసి పెద్దావిడ 'అమ్మాయ్, అమ్మాయ్!'' అంటూ ఆమెని తట్టిలేపింది. ఆమె కళ్లు తెరిచి 'ఏంటి' అన్నట్లు పెద్దావిడ వంక చూసింది.

''అసలే డోర్ పక్క బెర్త్‌లు వచ్చాయని మేం అనుకుంటుంటే నువ్వు చేయి తీసుకెళ్లి మరీ డోర్ దగ్గరే పెట్టి పడుకున్నావేంటమ్మా?! పైగా చేతికి వున్నవి బంగారు గాజుల్లాగే వున్నాయి. తల ఆ పక్కకు పెట్టుకొని పడుకో. కొంచెం జాగ్రత్త'' అంది పెద్దావిడ ఆమెతో. వెంటనే ఆమె పొజిషన్ మార్చి పడుకుంది.

మళ్లీ పెద్దావిడకి ఏదో అనుమానం వచ్చినట్లుంది. ''నీకు బెర్త్ కన్ఫాం అవలేదా?'' అనడిగింది ఆమెనే.

''అయింది'' అంది పొడిపొడిగా ఆమె.

''మరి ఈ బెర్త్‌లో పడుకున్నావే? ఇది టిటిఇది కదా!'' పెద్దావిడ అనుమానం వ్యక్తం చేసింది. కానీ బెర్త్ నెంబరు సెవన్‌లో ఆమె మాత్రం ఏం సమాధానం ఇవ్వలేదు. చిన్నగా నవ్వేసి వురుకుంది.

అప్పటి దాకా ఓపిక పట్టిన ఎదురు బెర్తులో ఆమె ''ఆ! ఇప్పుడు టిటిఇలు చూడాల్సింది ఒక్క బోగీనే కాదు కదండీ. రెండు మూడు బోగీలకు ఒక టిటిఇని ఇస్తున్నారు. ఆయన ఎక్కడో సర్దుకుంటాడు. ఈ బెర్త్ ఈమెకి ఇచ్చి వుంటాడు'' అంది,

పెద్దావిడ మళ్లీ నా పక్కనే కూర్చుంటూ''అంతే అయుంటుంది. అందులో ఇప్పుడు పెళ్లిళ్ల సీజన్ కదా! మామూలు కన్నా రెట్టింపు చార్జ్ చేస్తారు. ఇప్పుడే టిటిఇలకి వచ్చే పై సంపాదన చాలా వుంటుంది. ఇంక ఇలాంటప్పుడు వేరే చెప్పేదేముంది?''తనకున్న పరిజ్ఞానాన్నంతా బయటపెడతూ అంది పెద్దావిడ

''అది అందరికీ తెలిసిందే కదండి. నిజానికి వాళ్లకి వచ్చే పై సంపాదనతో పోలిస్తే వీళ్ల జీతాలెంత? అందుకే వాళ్లు చిన్నవసులోనే ఇళ్లు వాకిళ్లు, పెళ్లానికి నగలూ, గట్రా అన్నీ అమర్చుకోగలరు. మా చెల్లిలి మరిది టిటిఇనే లెండి. అతన్ని చూసి అందరం అదే అనుకుంటాం. కావల్సినంత సంపాదన అది'' ఇంతోటి పరిజ్ఞానం నాకూ వుంది అన్నట్లు నొక్కి వక్కాణించి చెప్పింది ఎదురు బెర్తులో ఆమె.

''అంతే లెండి. ఇప్పుడు ఈవిడ దగ్గర ఏ వంద రూపాయలో తీసుకుని బెర్త్ కన్ఫాం చేసి వుంటాడు. తెల్లవార్లూ అయన ఎక్కడో సర్దుకుంటాడు'' అంది పెద్దావిడ. ఈ చర్చకి ముక్తాయింపు తనదే అన్నట్లు.

విచిత్రం ఏంటంటే వీళ్లింత సంభాషణ చేస్తున్నా బెర్త్ నెంబర్ సెవెన్‌లో ఆమె మాత్రం అలాగే చూస్తూ పడుకుంది. అంతే గాని నోరు విప్పి మాట్లాడలేదు. అసలు తమకు సంబంధం లేని, తమకు తెలీని విషయాన్ని కూడా అంత చక్కగా చర్చించుకుంటున్న వాళ్ల వాక్చాతుర్యానికి ఆశ్చర్యపడడం నా వంతయింది. బహుశా అది కూడా ఒక టాలెంటేనేమో అనుకున్నాను.

వీళ్లు ఇంత సంభాషణ చేస్తున్నా బెర్త్ నెంబర్ సెవెన్‌లో ఆమె రెస్పాండ్ అవకపోవడంతో పెద్దావిడకి కొంచెం అసంతృప్తి కలిగినట్టయింది. అందుకే ఆమెతో మాట కలిపే ప్రయత్నం చేసింది. ''నువ్వు ట్రైన్ ఎక్కాక బెర్త్ కన్ఫాం చేశారా? ముందుగానే రిజర్వేషన్ చేయించుకున్నావా?'' అనడిగింది ఆమె. కానీ ఆమె మాత్రం మళ్లీ అదే చిరునవ్వుని సమాధానంగా ఉపయోగించింది.

పెద్దావిడ అంతటితో ఆగినా బాగుండేది. కానీ ఆమె మౌనం ఈవిడ పెద్దరికానికి భంగం కలిగించినట్టుంది. ఏదో ఒక సలహాతో దాన్ని నిలబెట్టుకోవాలనే ప్రయత్నంతో ''చూడమ్మాయ్! ఒక వేళ రిజర్వేషన్ లేకపోతే టిటిఇని ఇప్పుడే గట్టిగా అడుగు. లేకపోతే ఏ అర్ధరాత్రో ''లేలే'' అంటే ఇబ్బంది పడతావ్. వాళ్లు డబ్బుకు కక్కుర్తి వాళ్లదే కానీ, ప్యాసింజర్ల బాధ వాళ్లకి పట్టదు.'' అంది ఎంతో చనువు ప్రదర్శిస్తూ...

అప్పటి వరకూ మౌనంగా అన్నీ వింటున్న బెర్త్ నెంబర్ సెవన్‌లో ఆమె అదోలా నవ్వి ''టిటిఇ మా ఆయనే లెండి. డ్యూటీలో వున్నారు'' అంది పెద్దావిడతో.

అంతే! పాపం పెద్దావిడ బాత్రూంకి వెళ్లడం కూడా మర్చిపోయి, ఒక్కదుటున మిడిల్ బెర్త్ ఎక్కి ముసుగుతన్నేసింది.

ఎదురు బెర్త్‌లో ఆమెది కూడా అదే పరిస్థితి.

నేను మాత్రం అప్రయత్నంగానే మనసులో 'థ్యాంక్ గాడ్' అనుకున్నాను. వాళ్ల చర్చలో తలదూర్చనందుకు.

అందుకే కాబోలు పెద్దవాళ్లు అంటారు. 'మితంగా వున్నది ఎప్పుడూ హితంగా వుంటుంది' అని

అంతేకాదు. ప్రయాణాల్లో లగేజీ గురించి, వంటి మీద వున్న నగల గురించే కాదు, మనం మాట్లాడే మాటల విషయంలో కూడా కొంచెం జాగ్రత్త వహించడం ఎంతో అవసరం. అనే విషయం నాకు ప్రాక్టికల్‌గా తెలిసింది.

ఈ సంఘటన మర్నాడు ఫంక్షన్‌లో మా బంధువులందరికీ మంచి హాస్యాన్ని పంచిందనడం మాత్రం వాస్తవం సుమా!

★